RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 78 | పేజీలు : 4 | శనివారం 19 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



అట్టహాసంగా ఆసియా క్రీడలు ప్రారంభం

భారత పతాకధారులుగా పవన్ సెహ్రావత్, మను భాకర్

జపాన్‌లో నేటి నుంచి 2026 ఆసియా క్రీడలు

భారత పతాకధారులుగా కబడ్డీ ప్లేయర్ పవన్, షూటర్ మను భాకర్


తాజిందర్‌పాల్ స్థానంలో అనూహ్యంగా పవన్‌కు దక్కిన అవకాశం

అమెరికా యూనివర్సిటీలకు విదేశీ విద్యార్థుల దెబ్బ..

- భారతీయులకు పెరిగిన వీసా టెన్షన్
- సగానికి పైగా అమెరికా కాలేజీల్లో తగ్గిన విదేశీ విద్యార్థుల దరఖాస్తులు
- వీసా జాప్యం, తిరస్కరణలే ప్రధాన కారణాలు
- 63 శాతం యూనివర్సిటీ అధికారుల్లో ఇమ్మిగ్రేషన్‌పై ఆందోళన
- విదేశీ విద్యార్థులు తగ్గడంతో 73 శాతం సంస్థల ఆదాయంతో తగ్గుదల
- భారతీయ విద్యార్థులకు కీలకంగా మారిన వీసా పరిస్థితులు



కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత



- హుబ్బల్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



ఇంటర్ బోర్డులో డిజిటలైజేషన్, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు

- లోకేశ్ నివాసంలో ఇంటర్ బోర్డు పాలకవర్గం సమావేశం
- 1978 నుంచి జారీ చేసిన ఇంటర్ సర్టిఫికెట్లను డిజిటలైజ్ చేయాలని నిర్ణయం
- ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 62కి పెంచాలని తీర్మానం

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యారంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా వైవిధ్యమైన సంస్కరణలకు తెరలేపారు. ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు 78వ పాలకవర్గ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అనేక కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. నకిలీ సర్టిఫికెట్ల అక్రమాలకు శాశ్వతంగా ముగింపు పలకాలనే దృఢ సంకల్పంతో 1978 నుంచి - మిగతా3లో

విశ్వనగరంగా విశాఖ

- నా జీవితం ధన్యమైంది.. ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను: విశాఖలో చంద్రబాబు ఎమోషనల్
- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు



అమరావతి

విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు. "కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు - మిగతా3లో



స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం

- 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం: నాదెండ్ల మనోహర్
- ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనేది ముఖ్యం కాదన్న మనోహర్
- కచ్చితంగా విజయం సాధించే స్థానాల్లో పోటీ చేయడమే ముఖ్యమని వ్యాఖ్య
- పవన్ కల్యాణ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నారని వెల్లడి

అమరావతి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందని, వందకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధిస్తామని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఈరోజు పర్యటించిన ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో ఏవైనా పొరపాట్లు లేదా సమస్యలు - మిగతా3లో

ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ



'అందరికీ ఇళ్లు' లక్ష్యానికి మరో అడుగు

తెలంగాణ గ్రామీణ ప్రజలకు గుడ్‌న్యూస్..

2 లక్షల ఇళ్లకు కేంద్రం ఆమోదం..

కిషన్ రెడ్డి కీలక ప్రకటన!

తెలంగాణ గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ పథకం కింద 2026--27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రానికి 2 లక్షల ఇళ్లను మంజూరు



హైదరాబాద్

తెలంగాణలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ (గ్రామీణ్--+) పథకం కింద రాష్ట్రానికి 2 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఈ ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 2,00,000 ఇళ్ల లక్ష్యాన్ని ఆమోదించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని తెలిపారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో నిర్వహించిన పీఎంఏవై--జీ ఆవాస్ సర్వేలో పాల్గొనకపోవడం వల్ల రాష్ట్రంలో - మిగతా3లో



దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...

కేసీఆర్‌కు చెంపపెట్టు

- తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ
- ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు.. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా

సీమ వార్త సాయంకాలం

శనివారం 19 సెప్టెంబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

ఒకరికి పండగ.. మరొకరికి ప్రాణ గండం!

నిమజ్జనం తర్వాత మొదలైన మరో జీవన పోరాటం



మా పల్లె గల్లి నుంచి ఢిల్లీ దాకా..

నేటికీ తీరిన పల్లె బాట..!!

.....మాట ఇస్తే తప్పదు అంతే... సవిత మాటతో నెరవేరిన బాట..!!

.....ఎన్నో ఏళ్ల నాటి ఆ పల్లె జనం కోరిక తీర్చిన సవితమ్మ

.... గత ఎన్నికల హామీని నెరవేర్చుకున్న... మంత్రి సవితమ్మ.

.... పెరుమాళ్ళ పల్లి కి రూ, 1.కోటి 20 లక్షలతో తార రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.

.... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.

.... హాజరైన స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి నరేష్.



















50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

...రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత.

.....నూతన పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనలో చేతివాటానికి తావివ్వొద్దు.

.....చేనేతల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు.

.....అర్హులందరికీ పెన్షన్లు ఇస్తాం.. ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వొద్దు.

.....నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం.

.....కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చితే సహించేది లేదు.

...అక్రమ వసూళ్లకు పాల్పడిన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన ఇద్దరు ఉద్యోగులపై మంత్రి సవిత ఆగ్రహం.

.....తక్షణమే సస్పెన్షన్ చేయాలని ఆదేశం.

..... మంత్రి సవిత ఆదేశాల మేరకు రమణారెడ్డి, శీనా నాయక్ సస్పెన్షన్

పెనుగొండ సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం.

50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎటువంటి అక్రమాలు, అవినీతి తావులేకుండా అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందజేసేలా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో నేతన్నల దరఖాస్తుల పరిశీలనలో జరుగుతున్న చేతివాటంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో సదుద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు చేనేతలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న లక్ష్యాన్ని నీరు గార్చుతున్న అధికారులపై కొరడా ఝుళిపించారు. దరఖాస్తుల పరిశీలన పేరుతో పచ్చనోట్లకు కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకంపై అమలు తీరుతెన్నుల - మిగతా3లో

రైతును బక్షిస్తున్నారు రక్షించండి..!!

రైతుల బాధలపై విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన కు శ్రీకారం.

రైతు కోసం సర్కారుతో పోరుకు సై అంటున్న... మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్.

రొద్దంలో ఆందోళనకు దిగుతూ ధర్నా చేపట్టిన... వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ.





సీమ వార్త సాయంకాలం
శనివారం 19 సెప్టెంబర్ 2026

రైతును బక్షిస్తున్నారు రక్షించండి..!!



రొద్దం సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం.

చంద్రబాబు ప్రభుత్వ రైతు విధానాలను ప్రశ్నిస్తూ ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం కరెంట్ ఆఫీస్ ఎదుట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ రైతుల పక్షాన ధర్నాకు దిగారు.రైతన్నకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నిస్తూ మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో రొద్దం మండలంలో రైతుల సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా/అన్నదాత సుఖీభవ సాయం, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలకు గిట్టుబాటు ధర, సాగునీరు, వ్యవసాయ విద్యుత్ వంటి కీలక సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి రైతులకు అనేక రకాలుగా అండగా నిలిచిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. రైతు పంటకు నీరు ఎంత అవసరమో విద్యుత్ కూడా అంతే అవసరమని, సరైన సమయంలో విద్యుత్ అందకపోతే పంటలకు నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని, రైతులు విద్యుత్ కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఉచిత పంటల బీమా ద్వారా రైతులకు అండగా నిలిచిన విధంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని, రైతులపై ఆర్థిక భారం పడకుండా పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం వంటి సహాయాలను అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో అందించాలని అన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వం వెంటనే గుర్తించి, నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని మండలాల్లో పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేసి, కరువు మండలాలకు వర్తించే సహాయక చర్యలను వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేసి, వర్షాలు లేక పంటలు దెబ్బతినడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే రైతుల వద్దకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. రైతుల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని, నకిలీ విత్తనాలు మరియు నాసిరకం ఎరువుల వల్ల రైతులు నష్టపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు దళారుల చేతిలో నష్టపోకుండా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అవసరమైన చోట ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. కరువు తీవ్రత దృష్ట్యా పశుగ్రాసం కొనుక్కోవాలంటే కూడా కొనుక్కోలేని పరిస్థితిలో రైతన్నలు ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో పశు గ్రాసాన్ని ఉచితంగా కచ్చితంగా రైతులకు అందజేయాల్సిన అవసరం ఉందని, దీనిని కూడా ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకొని వెంటనే పశుగ్రాసం అందజేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా/అన్నదాత సుఖీభవ సాయం సకాలంలో అందించాలని, పంట బీమా పరిహారం వెంటనే చెల్లించాలని, అర్హులైన ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పెనుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఉషాశ్రీ చరణ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతు చెమటతో రాష్ట్రానికి అన్నం పెడుతున్నాడని, రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, అన్నదాతలు నష్టపోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఉషాశ్రీ చరణ్ అన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయడంతో పాటు సాగునీటి సమస్యలను పరిష్కరించాలని, పంట నష్టపోయిన ప్రతి అర్హుడైన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను కేవలం ప్రకటనలకు పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని, అన్నదాతలకు అవసరమైన సహాయం సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కొనసాగిస్తామని ఉషాశ్రీ చరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఒకరికి పండగ.. మరొకరికి ప్రాణ గండం!

నిమజ్జనం తర్వాత మొదలైన మరో జీవన పోరాటం



తాడిపత్రి, సెప్టెంబర్ 19 సాయంత్రం: పండగ ముగిసింది.. విగ్రహాల నిమజ్జనం పూర్తయింది.. అందరూ వెళ్లిపోయారు. కానీ తాడిపత్రి మండలం ఎర్రగుంట్లపల్లి వద్ద యన్ హెచ్ -544డి కోసం తవ్విన 30 అడుగుల గుంత దగ్గర మరో పోరాటం మొదలైంది. మట్టి తరలించగా ఏర్పడిన ఈ గుంతలోనే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆ విగ్రహాలకు ఉపయోగించిన ఇనుప చట్రాలను సేకరించి అమ్ముకోవడం కొందరు నిరుపేదలకు జీవనాధారంగా మారింది. ఫోటోలో కనిపిస్తున్న యువకులు 30 అడుగుల లోతులోకి దిగి ఇనుమును వెలికి తీస్తున్నారు. వారు లాగుతున్న ఒక్కో ఫ్రేమ్ బరువు 40-50 కిలోలు ఉంటుంది. దాన్ని అమ్మితే వచ్చే రూ.1000-1500 వారి కుటుంబానికి కొన్ని రోజులు గడుస్తుంది. ఇది కేవలం ఇనుము కథ కాదు.. ఆకలితో చేసే పోరాట కథ. ఒకరికి పండగ ముగిస్తే.. మరొకరికి అదే పండగ పొట్ట నింపుతోంది. వారి కష్టాన్ని చూసి గ్రామస్థులు కూడా ఆశ్చర్యపోయారు.

50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు

-మొదటిపేజీ తరువాయి

గురించి అడిగి తెలుసుకున్నారు. నూతన పెన్షన్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి...వాటి పరిశీలన గురించి ఆరా తీశారు. నూతన పెన్షన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16,521 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటింటికీ వెళ్లి అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 84 వేలకుపైగా చేనేతలకు పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు ఇస్తాం

శ్రీసత్యసాయి, అనంతపురం సహా పలు జిల్లాల్లో దరఖాస్తు దారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు తెలిసిందని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. చేనేతలందరికీ ఆర్థిక మేలు కలుగజేయాలన్నది సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం సహా పలు పథకాలను ఇటీవల ప్రారంభించారన్నారు.ఇపుడు 50 ఏళ్లు నిండిన చేనేతలకు నూతన పెన్షన్లు అందజేయాలని నిర్ణయించారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నీరుగార్చేలా కొందరు ఉద్యోగులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులొస్తున్నాయని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. అర్హులైన ప్రతి నేతన్నకూ పెన్షన్ అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఎటువంటి అపోహాలకు నేతన్నలు గురికావొద్దని, ఎవ్వరికీ రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరంలేదని చేనేతలకు తెలిపారు. అర్హత ఉంటే ప్రభుత్వమే పెన్షన్ అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు.

ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు ఉద్యోగులు దరఖాస్తుల పరిశీలన సమయంలో చేనేతల నుంచి పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసిందని మంత్రి సవిత మండిపడ్డారు. తాము ఇచ్చే అనుమతులతోనే పెన్షన్లు వస్తాయంటూ డీవో రమణారరెడ్డి. ఏడీవో శీనా నాయక్ నేతన్నల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి గండికొడుతున్న ఆ ఇద్దరు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాను ఆదేశించారు. చేనేతల నుంచి వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు. అర్హులను గుర్తించే సర్వేలో రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల్లో పర్యటించి స్వయంగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఆ ఇద్దరు ఉద్యోగులనూ తొలగిస్తూ కమిషనర్ రేఖారాణి ఉత్తర్వులు జారీచేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతగా...

ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకుందాం.

.... స్వర్ణాంధ్ర స్వచంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో కమల బాయ్ పిలుపు.



గోరంట్ల సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమవుతుందని మండల ఎంపీడీవో కమల బాయ్ ప్రజలను కోరారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు పట్టణ చివారు ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల మేజర్ పంచాయతీ ఈవో గురుస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాలకు పంచాయతీ స్పెషలాఫీసర్ కమలపై ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో దన్నంపల్లి రోడ్డులోని ఎల్లమ్మ గుడి వద్ద నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యర్థాలు, ముళ్ళకంపలను జెసిపి యంత్రాల సాయంతో తొలగించి డంపింగ్ యార్డ్ కు తరలించారు. బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, బిజెపి జిల్లా నేత బొట్టు శ్రీనివాసులు, జనసేన జిల్లా నాయకులు చిలమత్తూరు వెంకటేష్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, జయరాం లతోపాటు సచివాలయ

మా పల్లె గల్లి నుంచి ఢిల్లీ దాకా.. నేటికీ తీరిన పల్లె బాట..!!

గోరంట్ల సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం. ఆ మారుమూల పల్లె నుంచి గాని ఆ పంచాయతీ నుంచి గాని ఇటు అసెంబ్లీకి అటు పార్లమెంటు దాకా ప్రజా ప్రతినిధులుగా గెలిచిన చరిత్ర ఆ పల్లె కే దక్కుతుంది. అయితే అలాంటి తరుణంలో ఇప్పటివరకు గత పాలకులు ఆ పల్లెకు రోడ్డు వేసుకోలేక పోయామని గత ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థిగా ప్రచారానికి వచ్చిన సవితమ్మ దృష్టి కి తెచ్చారు పెరుమాళ్ళ పల్లి గ్రామ ప్రజలు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఆ పెరుమాళ్ళ పల్లి గ్రామం ప్రసిద్ధి చెందినప్పటికీ ఆ గ్రామానికి రోడ్డు కొరత అలాగే నిలిచిపోయింది. గత ఎన్నికల ప్రచారంలో ప్రస్తుతం మంత్రి సవితమ్మ మీ గ్రామానికి తారూర్ రోడ్డు వేసి మీ ఊరికి వస్తానని హామీ ఇచ్చి ప్రస్తుతం ఆ ఊరి రోడ్డు నిర్మాణానికి కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేయించి పనులను సైతం స్థానిక మండల టిడిపి నాయకుల చేతులమీదుగా ప్రారంభించారు.గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి పంచాయతీ పరిధిలోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హస్తకళలా స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీధర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, రవి మోహన్,పాయల రమణ, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ లు భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కూటమి నాయకుల తోపాటు స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తన మాటలను నిలబెట్టుకొని నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం అభినంద నీయమని గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మారెడ్డిపల్లి నరసింహులు, పెరుమాళ్ళ పల్లి శంకరప్ప, జనార్దన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, టైలర్ శ్రీనివాసులు,చంద్రా రెడ్డి,గిరిధర్ గౌడ్, అజం తుల్లా, జయరాం జయరాం, రోహిత్, సుభహన్, ప్రకాష్ చౌదరి... హనుమంత్ రెడ్డి సోమశేఖర్, సింహాద్రి, మద్దిలేటి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హోటల్ చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

"అన్నప్రసాదమే మహాప్రసాదం"

భక్తుల సేవలో శ్రీ వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్

భేదాలు లేకుండా కడుపు నిండా భోజనం అందించడం ఈ సేవా కార్యక్రమం ప్రత్యేకత

భక్తుల ప్రశంసల పొందుతున్న శ్రీ వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్



లేపాక్షి సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంకాలం : ప్రపంచ ప్రఖ్యాతి గాంచి.. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం విరాజిల్లుతోంది. స్వామివారి భక్తులకు ఆధ్యాత్మిక సేవతో పాటు.. ఆకలితో వచ్చిన వారికి అన్నం అన్న ప్రసాదం చేస్తూ మానవత్వాన్ని చాటుతోంది శ్రీ వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్. స్వామివారి ఆల యానికి ప్రతి శనివారం, ఆదివారం భక్తులు, యాత్రికులు, పేదలు ఇలా లేపాక్షికి వచ్చే వారికి 1000 నుంచి 1500 మంది వరకు వస్తుండగా.. వారం దరికీ ఉచితంగా అన్న ప్రసాదం చేస్తున్నారు. ఇలా ఒక్కరోజు కాదు..

ఒక్కసారి కాదు..

సేవను ఒక బాధ్య తగా భావిస్తూ ప్రతి వారాంతంలో అన్న ప్రసాదం కార్య క్రమాన్నికొనసాగిస్తున్నారు. ఆకలితో వచ్చిన ప్రతి ఒక్కరికీ కులం, మతం, ప్రాం తం అనే భేదాలు లేకుండా కడుపు నిండా భోజనం అందించడం ఈ సేవా కార్యక్రమం ప్రత్యేకతగా నిలు స్తోంది.ఆలయానికి వచ్చిన భక్తుడికి స్వామి, అమ్మవార్ల దర్శనం ఎంత ము ఖ్యమో..ఆకలితో ఉన్న మనిషికి అన్నం అంతే ముఖ్యం అనే సేవా భావంతో ట్రస్ట్ ముందుకు సాగు తోంది. లేపాక్షి నేలపై భక్తికి తోడు మాన వత్వంపరిమళిస్తోందని భక్తులు పరవశించిపోతున్నారు.వేలాది మందికి అన్నం పెడుతూ.. "అన్నప్రసాదం మహాప్రసాదం" అనే మాటకు నిజమైన అర్థాన్ని చూపిస్తోంది శ్రీ వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ నిలుస్తోంది.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించా లని.. మరెందరో దాతలు, సేవాభిమా నులు ముందుకు వచ్చి ఈ మహత్కా ర్యానికి తమ వంతు సహకారం అందిం చాలని స్థానికులు కోరుతున్నారు.లేపాక్షి నుంచి.. సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలు స్తున్న శ్రీ వీరభద్ర అన్న ప్రసాదం సేవా ట్రస్ట్ కు మరింత చేయూతనిస్తే భక్తులకు మరింతగా అన్నదాన కార్య క్రమాన్ని కొనసాగిం చవచ్చు. లేపాక్షి ఆలయంలో ట్రస్ట్ తరపున చేపడు తున్న మహా ప్రసాదం అన్నదాన కార్యక్రమం భక్తుల ప్రశంసలను అందుకుంటోంది.

విషాదం నింపిన నిమజ్జనం.. బీటెక్ విద్యార్థి మృతి

ఆలూరు సమీపంలో ట్రాక్టర్-ట్యాంకర్ ఢీ.. మరో 8 మందికి గాయాలు






తాడిపత్రి, సెప్టెంబర్ 19 సాయంత్రం : తాడిపత్రి పట్టణం సున్నపురేగేరి ప్రాంతంలో వినాయక నిమజ్జనం విషాదంగా మారింది. నిమజ్జనం పూర్తి చేసుకుని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ సెకండ్ ఇయర్ విద్యార్థి జగదీశ్ మృతి చెందగా, మరో 8 మందికి గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో సున్నపురేగేరి వాసులు ఆలూరు సమీపంలోని కుంటలో నిమజ్జనం పూర్తి చేసుకుని ట్రాక్టర్ ట్రాలీలో తిరిగి వస్తుండగా, ఎదురుగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ నుంచి ట్రాలీ విడిపోయి బోల్తా పడింది. ట్రాలీలో సుమారు 15 మంది ఉండగా 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను మొదట తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న జగదీశ్ అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన సిమెంట్ ట్యాంకర్ ను స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ సీఐ నారాయణ రెడ్డి తెలిపారు.

క్యాడర్ కు...ఎన్నికల బలోపేతం, అభివృద్ధిపై దిశానిర్దేశం.

.... క్యాంపు కార్యాలయంలో కూటమినేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.



మడకశిర సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంకాలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీకి చెందిన కూటమి నాయకులు కార్యకర్తలతో శనివారం ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ స్థానిక ఎన్నికల ఇన్చార్జి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు డా. శ్రీనివాసమూర్తి కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ , లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

స్థానిక ఎన్నికలకు సన్నాహాలు - పార్టీ బలోపేతం:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని పార్టీని వార్డు స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మడకశిర మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రోడ్ల నిర్మాణం మరియు నియోజకవర్గ ప్రగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని నాయకులు స్పష్టం చేశారు.కార్యకర్తలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులందరికీ చేరవేసేలా సేవలు అందించాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

అమరాపురం ఉన్నత పాఠశాల స్థలం కబ్జాపై చర్యలు తీసుకోండి

పాఠశాలకు స్థలదాత పేరు పెట్టాలని కలెక్టర్ కు వినతి



అమరాపురం సెప్టెంబర్ 19 సీమవార్త సాయంత్రం మండల కేంద్రమైన అమరాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 9 ఎకరాల 38 సెంట్లు భూమిని బావాజీ ముకుందాస్ వారి తండ్రి జ్ఞాపకార్థ మై బాలాజీ లక్ష్మణ్ దాస్ దానంగా అందజేసినట్లు దీన్ని కొందరు కబ్జా చేసుకున్నట్లు దీనిపై తక్షణం చర్య తీసుకొని భూమిని పాఠశాలకు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు స్థలదాత మనుముడు రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలకు పాఠశాలకు స్థలదాత బావాజీ లక్ష్మణ్ దాస్ పేరును పెట్టాలని వినతిని అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాత అందజేసిన స్థలాన్ని కొలత చేసి తనకు నివేదిక అందజేయాలని తహసిల్దార్ హనుమంతుకు, మండల సర్వేయర్ పుట్ట రాజును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల కు స్థలదాత పేరును పెట్టే విషయంపై డిఈఓ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు రవిచంద్ర పేర్కొన్నారు.

వక్కతోటలో పిఎండిఎస్ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



అమరాపురం సెప్టెంబర్ 19 సీమవార్త అమరాపురం మండల బసవనపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన వక్క తోటలోని పిఎండిఎస్ సాగును సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శనివారం పరిశీలించి రైతు శంకరప్పను అభినందించారు. ముఖ్యంగా ఎలినో ప్రభావం ద్వారావక్క తోటల్లో పీఎండీఎస్ సాగు చేయడం ద్వారా నీటి సాంద్రత తక్కువ ఉన్న కూడా తోటలు ఎండిపోవడానికి అవకాశం లేదని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణ మీనన్, అమరాపురం వ్యవసాయ అధికారి మంజునాథ్, ఏపీ సీ ఎన్ఎఫ్ మడకశిర డివిజన్ ఇంచార్జ్ రమేష్ త పాల్గొన్నారు. మండలంలో ప్రతి రైతు పిఎండిఎస్ వేసే విధానాన్ని అనుసరించాలని రైతులతోసంభాషించారు.పిఎండిఎస్ పంట విధానంలో విత్తనాలను పెల్లెటైజేషన్ చేయడం ద్వారా విత్తనానికి రక్షణ కవచంగా ఉండి వర్షం వచ్చినప్పుడు పంటలు మొలకెత్తుతాయని తెలియజేశారు. అలాగే ఈ విధానం ద్వారా పంటకు ఇచ్చిన నీరు ఆవిరి కాకుండా పంటకు మల్చింగ్ లాగా ఉపయోగపడుతుంది దీనిద్వారా తేమను నిలుపుకునే గుణం పెరుగుతుంది.కలుపు మొక్కలు తగ్గుతాయని, పంట పొలాలు 365 రోజులు గ్రీన్ కవర్ పచ్చదనం ఉంటుందని, రైతుకి కూరగాయలు,ఆకుకూరల ద్వారా కొంత ఆర్థిక లాభం కూడా వస్తుందని ముఖ్యంగా పశువులకు మేతగా ఉపయోగపడుతుందని రైతులకు తెలియజేశారు.ఇప్పుడు ఉన్న వర్షాభావ పరిస్థితుల్లో వీలైతే రైతులు నీటి సదుపాయం ఉన్న పక్క రైతుల నుంచి ఒక రక్షకతడిని పంటలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణ మీనన్, అమరాపురం వ్యవసాయ అధికారి మంజునాథ్, ఏపీ సీ ఎన్ ఎఫ్ మడకశిర డివిజన్ ఇంచార్జ్ రమేష్, తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, ఆర్ఐ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు, సిరికల్చర్ అసిస్టెంట్ నరసింహమూర్తి, రైతులు చంద్రనాయక్ మోహన్ మరియు మండల ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

మూడు సేవల సమ్మేళనం....గురూజీ కి దక్కిన గౌరవం.

.....శ్రీధర్ గురూజీ కి అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్.





గోరంట్ల సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం. ప్రజారోగ్యమే పరమానందం భావించి రాయలసీమ పరిసర ప్రాంతాలలో యోగ ధ్యానాన్ని గోరంట్ల ప్రజలకు రెండుదశబ్దాలు గా నిరవధికంగా సిద్ద సమాధి యోగాద్వారా చిరపరచితమైన యోగా గురువులు యోగా గురూజీ గా అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన శ్రీధర్ కి ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ యువివర్సిటీ అమెరికా వాళ్ళు సమాజిక సేవ, అధ్యాత్మిక సేవ మరియు సంపూర్ణ ఆరోగ్య రంగం లో చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ని ఈరోజు పాండించ్చేరి లో ఏఐసీఏ అందించిన యెషియన్ గోల్డెన్ అవార్డ్స్ వేదిక లో జరిగిన జరిగిన కార్య క్రమంలో శ్రీధర్ గురూజీ కి అందించిన ఈ కార్య క్రమంలో గురూజీ ప్రియ శిష్యులు ఎస్ పి వి ఎం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ భక్త వత్సలం మాట్లాడుతూ శ్రీధర్ జి అందించిన డాక్టరేట్ గోరంట్ల ప్రజలకు ఇచ్చినట్టుగా భావిస్తున్నామని గోరంట్ల లోని ప్రతి ఇంటికి యోగాను ధ్యానాన్ని చేర్చిన ఘనత శ్రీ గురూజీ దే అని కొనియాడారు.మె రైన్ ఇంజినీరింగ్ పట్టభద్రుడైనా.. చాలినంత జీతం అందుకుంటున్నా. ఆయనకు సంతృప్తి కలగలేదు. ఏదో చేయాలని.. ఏదో సాధించాలన్న కాంక్ష వెంటాడింది. సాటి మనిషికి ఆరోగ్యం, ఆనందం అందించాలన్న తపనతో అన్నీ వదులుకుని తన ప్రాంతానికి తిరిగి వచ్చారు. రాయలసీమలో ఉచితంగా వేలాది మందికి యోగాలో శిక్షణ ఇచ్చి గుర్తింపు పొందారు. ఆయనే శ్రీధర్ గురూజీ.అనంతపురానికి చెందిన శ్రీధర్ ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ వరకు అనంతపురంలో చదువుకున్నారు. చెన్నైలో మెరైన్ ఇంజినీరింగ్ పూర్తిచేసి సింగపూర్తో అనుసంధానంగా ఉన్న చెన్నైలోని ఓ కంపెనీలో ఉద్యో గంలో చేరారు. రెండేళ్లపాటు విధులు నిర్వర్తించారు. ఇంటర్మీడియట్లో నే సిద్ధి సమాధి యోగాలో శిక్షణ తీసుకొన్న శ్రీధర గురూజీ సమాజ సేవకు అంకితం కావాలన్న ఆలోచన వచ్చింది. వెంటనే తన ఇంజనీర్ ఉద్యోగానికి రాజీనామా చేశారు. యోగ బ్రహ్మ బిరుదు పొందిన ప్రభాకర్ గురూజీ వద్ద శిష్యుడిగా చేరి యోగా, ధ్యానంపై సాధన చేశారు. అనతికాలంలోనే గురూజీగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన కుటుంబం మదన పల్లి లో స్థిరప డింది. భారతదేశంతోపాటు సింగపూర్, టాంజానియా దేశాల్లో భారతీయులకు యోగాపై శిక్షణ తరగతులు నిర్వహించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలో 350 కి పైగా యోగా శిక్షణ కేంద్రాలు స్థాపించి, 300 బృందాలకు శిక్షణ ఇచ్చారు.ఉరుకులు పరుగులతో ప్రారంభమయ్యే మనిషి జీవితంలో మానసిక ప్రశాంతత, చురుకుదనం తగ్గిపో తోంది. ఆరోగ్యం, ఆనందం కోల్పోయి నిస్సారమైన జీవితం గడపాల్సి వస్తోంది. వాటన్నిటినీ కాపాడుకోవా లంటే యోగా, ధ్యానం చాలా అవసరం. జిల్లావ్యా ప్తంగా యోగా, ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహి స్తూనే ఉన్నాం. చెడు ఆలోచనలు పక్కన బెట్టి మంచికోరుతూ ఏపని చేసినా రోజుకు రెండు గంటలు కేటాయించాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని తెలిపారు. డాక్టరేట్ అవార్డు పొందిన శ్రీధర్ గురూజీకి ప్రిన్సిపల్ భక్తవత్సలం, ఉపాధ్యాయులు విక్రమ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నారుల ఆరోగ్యం... పోషణ ఆహారంతోనే సాధ్యం.

రెండు గ్రామాల్లో .... సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.



గోరంట్ల సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం బుదిలి సెక్టార్ గొల్లపల్లి మరియు గుత్తి వారి పల్లి అంగన్వాడీ కేంద్రం నందు ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో 9 వ జాతీయ పౌష్టికాహార మాషోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది..చిన్నారుల లో ఆరోగ్యం తో పాటు ఆటపాట లు శారీరకంగా మానసికంగా, సామాజిక అభివృద్ధి జరగాలి అంటే ఈ పోషక ఆహారం చాలా అవసరం.ఆహారం లో వైవిధ్యత తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి అని,,ప్రతి రోజు సమతులమైన ఆహారాన్ని తీసుకోవాలని, నిత్యం మనం తినే ఆహారం లో తప్పనిసరిగా ఆకుకూరలు,కూరగాయలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల నుంచి లభించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది. గర్భవతి గా వున్నప్పటి నుంచే మంచి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుంది,,బిడ్డ ఎదిగిన తర్వాత కూడా అనారోగ్య సమస్యల బారిన పడకుండా వుండగలుగుతారు.,ఈ అంగన్వాడీ కేంద్రాల నందు పౌష్టికాహార ఎక్సపిబిషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సూపెర్వైసర్ మంజుల మేడమ్,,సూపెర్వైసర్ నాగరాణి మేడమ్,,అంగన్వాడీ కార్యకర్తలు రామాంజనమ్మ ,అరుణ, ఆ వూరి గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

నాలుగో రోజూ కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె



డి.హీరేహాల్, సెప్టెంబర్ 19 సీమవార్త సాయంత్రం: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజూ కొనసాగుతోందని వీఆర్ఏలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టిన వీఆర్ఏలు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు కల్పించాలని, నామినల్‌గా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ వీఆర్ఏలుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని వీఆర్ఏలు కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వీఆర్ఏలు స్పష్టం చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన నోటీసును డి.హీరేహాల్ మండల తహశీల్దార్ శ్రీనివాసులుకు వీఆర్ఏల సంఘం నాయకులు అందజేశారు ప్రభుత్వం తమ సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని వీఆర్ఏలు కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏలు యన్నప్ప, పణి, జటింగప్ప, హనుమంతు, మల్లి నాగరాజు, మహిళా వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం రామదండు



తిరుపతి సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంకాలం : ఎల్ నీనో ప్రభావం కారణంగా గత మూడు నెలలకు పైగా పదును వర్షం కురువకపోవడంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయని.. వర్షం కురవాలని పులమతి ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రజలు రామదండు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంజనేయస్వామి ఈ రామదండు కార్యక్రమం పులమతి, గోపి దేవరపల్లి, వెంకటాపురం, మానేంపల్లి తదితర గ్రామాల మీదుగా కొనసాగించారు. గ్రామాలలోకి రామదండు ప్రవేశించగానే పూజలు చేయడం జరిగింది. వర్షం పడని సమయంలో రామదండు కార్యక్రమం నిర్వహిస్తే వర్షాలు పడుతాయని పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయమని పేర్కొన్నారు. అందులో భాగంగానే రామదండు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పులమతి గ్రామ ప్రజలు తెలిపారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం





యాడికి సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంకాలం యాడికి మండలకేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో అనంతపురంలో ఉంటున్న నందన పుట్టినరోజు శుభ సందర్భముగా తన తల్లిదండ్రులు యాడికిలో ఉంటున్న అగాపే ఆశ్రమాన్ని చూడకపోయినా ఇక్కడికి వచ్చి సందర్శించకపోయిన న్యూస్ పేపర్లో ఫేస్బుక్లో ఇంస్టాగ్రామ్ లో చూసి నందన తల్లిదండ్రులు తనకు పెద్దల ఆశీస్సులు ఉండాలని వారి ఆశీస్సులే మాకు సంతోషకరమని భావించి వెంటనే ఆశ్రమ ఫౌండర్ గారిని సంప్రదించి వృద్ధులకు నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ ప్రసాద్ గారితో పాటు ఆశ్రమంలో ఉంటున్న పెద్దలందరూ నందనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి రెండు చేతులెత్తి ఆశీర్వదించి నందన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు

పిల్లల ఎదుగుదలకు ప్రీ-స్కూల్ విద్య ముఖ్యం సీడీపీఓ విజయకుమారి



తాడిపత్రి, సెప్టెంబర్ 19 సీమ వార్త సాయంత్రం: తాడిపత్రి మండలం ఎర్రగుంట్లపల్లి-3 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జాతీయ పోషణ మాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ విజయకుమారి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి ప్రీ-స్కూల్ విద్య ఎంతో అవసరమని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే తాజా వేడి భోజనం, ప్రీ-స్కూల్ మెనూ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రమైన నీరు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఉమాదేవి, లావణ్య, రామలక్ష్మి, నాగేశ్వరి, షంషాద్ బేగం, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం అధికారులపై కలెక్టర్ ఫైర్





అమరాపురం సెప్టెంబర్19 సీమవార్త సాయంత్రం. మండల పరిధిలోని హలుకూరు వద్ద శ్రీరామరెడ్డి త్రాగునీటి పథకం పంపు హౌస్ లను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శనివారం పరిశీలించారు. ప్రజలకు త్రాగునీటిని అందించాలనే సంకల్పంతో పి ఎ బి ఆర్ శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి ప్రాజెక్టును ఏర్పాటు చేస్తే అస్తవ్యస్తంగా ఉండడంతో సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఫైర్ అయ్యారు. సంపులను ఏండ్లు గడిచిన శుభ్రం చేయక, ముఖ్యంగా వాటర్ క్వాలిటీ టెస్ట్ చేయకుండా త్రాగునీరును ప్రజలకు అందిస్తే ఎలా అని సంబంధిత అధికారులను జిల్లాకలెక్టర్ ప్రశ్నించారు.త్రాగునీటి పథకమునకు వాడిన పైపుల క్వాలిటీని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మురళీధర్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ మనునాయక్, శ్రీరామ్ రెడ్డి ట్రంక్ మెయిన్ డి ఈ శిరీష,సంబంధిత కాంట్రాక్టర్ ఆడప వెంకటరావు తదితరుల సమక్షంలో పరిశీలించారు. అదేవిధంగా కళ్యాణదుర్గం నుండి హిందూపురం వరకు ఎంత సామర్థ్యంలో త్రాగునీరు సప్లై అవుతుందనే దానిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటర్ లీకేజీ పనులను వర్క్ల ద్వారా చేస్తున్నారా, పంప్ స్టేషన్ నందు ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు, ముఖ్యంగా పంపు లాంగ్ డైరీని కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యంగా ఫ్లోమీటర్లను పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేయాలని, విద్యుత్ రీడింగ్ వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించడంతోపాటు ఇప్పటివరకు దీనికి సంబంధించిన రికార్డుల జిరాక్స్ కాపీలను అందజేయాలని సంబంధించిన శ్రీరామ్ రెడ్డి ట్రంక్ మెయిన్ డి ఈ శిరీషను ఆదేశించారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేని కారణంగా, సంబంధిత కాంట్రాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు సక్రమంగా త్రాగునీరు అందడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు సక్రమంగా హాజరు కాక, గ్రామాలకు త్రాగునీరు అందించకపోతే సంబంధిత సిబ్బందికి జీతాలు ఎలా ఇవ్వాలని, పనిచేయని సిబ్బందిని తక్షణం తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పంప్ హౌస్ లో ప్యానెల్ బోర్డులు మరియు మోటార్ల వద్ద పైపులకు బట్టల చుట్టి సరియైన సౌకర్యాలు లేకుండా ఏండ్ల తరబడి ట్యాంకులను క్లీన్ చేయకుండా వాటర్ క్వాలిటీ టెస్టును చేయాల్సి ఉండగా పరీక్షలు నిర్వహించకుండా ప్రజలకు త్రాగునీరు ఇస్తే ఎలా అని సంబంధిత కాంట్రాక్టర్లకు నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంప్ హౌస్ లో విద్యుత్తు సౌకర్యం కూడా అంతంత మాత్రమే ఉందని విద్యుత్ దీపాలు కూడా లేని పంపు హౌస్ నందు రాత్రి వేళల్లో విధులు ఎవరు నిర్వహించరా? అని ప్రశ్నించారు.ముఖ్యంగా ఓపెన్ గా భారీ సామర్థ్యం గల సంపులకు నీటి సప్లై ని సూర్యరశ్మి పడే విధంగా చేపట్టడం ద్వారా వ్యర్థ పదార్థాలు పడి ప్రజలకు కలుషిత త్రాగునీరు అందిస్తే అనారోగ్యం పాలవుతారని తక్షణం దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేయడంతో పాటు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే నోటీసులు ఇచ్చామని సంబంధిత డి ఈ కలెక్టర్ కు వివరించగా దానికి సంబంధించిన జిరాక్స్ పత్రాలు ఎక్కడా అని కలెక్టర్ అడగడంతో సమయం అధికారి వివరాలు అందించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణం కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రజలకు శ్రీరామరెడ్డి పథకం ద్వారా త్రాగునీరును ప్రతి గ్రామాలకు అందించేందుకు సత్వరమే కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించని కాంట్రాక్టర్ను, సిబ్బందిని తొలగించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881